కర్నూలు | నంద్యాల
వార్త
4 ఏప్రిల్ 2026 శనివారం పేజీలు 4

# అక్రమ పార్కింగ్, రహదారి ఆక్రమణల పై ప్రత్యేక చర్యలు



: నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ వారు సంయుక్తంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద వాహనదారులు మరియు పాదచారులకు కలుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లు, అనధికారిక పార్కింగ్‌లు మరియు ఇతర అడ్డంకులను తొలగించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రహదారులపై వాహనాలను అడ్డంగా నిలపకుండా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.





## భక్తిశ్రద్ధలతో..
# గుడ్ ఫ్రైడే ప్రార్థనలు..!

: ఏసుప్రభువు శిలువ మరణంపై బోధ

: ఉపవాస ప్రార్థనలు



కర్నూలు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

గుడ్ ఫ్రైడే సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని చర్చిలలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. జిల్లాలోని కేథలిక్, సిఎస్ఐ, ఇతర ప్రధాన విభాగాలకు చెందిన అన్ని చర్చిలలో ఆయా సంఘ కాపరులు బైబిల్ పాఠాన్ని బోధించారు. అందులో ప్రధానంగా గుడ్ ఫ్రైడే రోజు ఏసుక్రీస్తు సిలువ శ్రమలు మరణం పై భక్తులకు వివరించారు. కర్నూలు క్యాథలిక్ డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వానేష్ సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. అందులో ప్రధానంగా సిలువపై యేసు క్రీస్తు ప్రభువు పలికిన ఏడు మాటల గురించి ఆయన బోధించారు. అదేవిధంగా ఇతర చర్చిలలో పాస్టర్లు..

2లో

అదే అంశంపై ఉపన్యసించారు.

## గిట్టుబాటు ధర లేక..
# మొక్కజొన్న.. రైతుల ఆవేదన..!

- దళారుల దోపిడీకి బలవుతున్న రైతన్న
- కొనుగోలు కేంద్రాల లేమితో నష్టాల్లో రైతులు
- రబీ సీజన్‌లోనైనా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని రైతుల విజ్ఞప్తి

• వివరాలు 2లో





బనగానపల్లె మండలంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం భారీగా ఉన్నప్పటికీ, గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సుమారు 4,200 హెక్టార్లలో, రబీ సీజన్‌లో 5,000 హెక్టార్లలో మొక్కజొన్న పంటను సాగు చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ. 2,400 ఉన్నప్పటికీ, కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ పంటను రూ. 1,700 నుంచి రూ. 1,750 మధ్య తక్కువ ధరలకు విక్రయించాల్సి వచ్చిందన్నారు. దీంతో దళారుల చేతిలో మోసపోయామని రైతులు వాపోతున్నారు.



బనగానపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

ఒక ఎకరా మొక్కజొన్న సాగుకు రూ. 30,000 నుంచి రూ. 35,000 వరకు పెట్టుబడి పెట్టినా, అధిక వర్షాలు మరియు యూరియా కొరత కారణంగా ఆశించిన దిగుబడి రాలేదని తెలిపారు. సాధారణంగా ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్లు దిగుబడి రావాల్సి ఉండగా, వర్షాల ప్రభావంతో పంట నాణ్యత కూడా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. పంటను ఆరబెట్టే సమయంలో వర్షాలు కురవడంతో తడిసిన మొక్కజొన్నను దళారులు ఇదే అవకాశంగా తీసుకుని క్వింటాకు రూ. 200 నుంచి రూ. 300 వరకు ధర తగ్గించి కొనుగోలు చేయడం...

## ఇంటి వద్ద టాటా చెప్పి..
# అంతలోనే.. అనంతలోకాలకు..!

- మోటర్ సైకిల్‌ను ఢీ కొట్టిన ఆర్టీసి బస్సు..
- బాలుడు మృతి..కేసు నమోదు..దర్యాప్తు..



**తన పెద్దనాన్న కూతురు వివాహ నిశ్చితార్థం ఉందని తమ బంధువులకు చెప్పాలని ఇంటి వద్ద టాటా చెప్పి వెళ్లిన కంపాటి నరసింహులు(16) అనే బాలుడు కొద్ది గంటలకే అనంతలోకాలకు వెళ్లాడనే విషయం తెలుసుకున్న ఆ అబ్బాయి తల్లిదండ్రులు విలపించిన తీరు పలువురిని కలచివేసింది.. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..**

కోసిగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

కోసిగి గ్రామానికి చెందిన కంపాటి శ్రీనివాసులు అనేబాలుడు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.. తన పెద్దనాన్న కుమార్తెకు వివాహం నిశ్చితార్థం కావడంతో బంధువులను పిలువడానికి సజ్జలగుడ్డం అనే గ్రామానికి తన పెద్దనాన్న కుమారుడు విజయ్‌గోపాల్‌తో కలసి మోటర్‌సైకిల్‌పై వెళ్లారు.. ఇంటి వద్ద అందరికి టాటా చెప్పి త్వరగా వస్తామంటూ వెళ్ళారు..కాగా విజయ్‌గోపాల్ మోటర్ సైకిల్‌నునడుపుతుండగా నరసింహులు వెనకాల కూర్చోని కోసిగి గ్రామ సరిహద్దును దాటారు.. సజ్జలగుడ్డం గ్రామానికి వెళ్తుండగా ఐరన్‌గల్‌గ్రామం నుండి ఆర్టీసి బస్సు వేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా బస్సును నడుపుతున్నాడు..అయితే తమను బస్సు ఢీ కొట్టే ప్రమాదం ఉందని భావించి మోటర్ సైకిల్ నడుపుతున్న విజయ్‌గోపాల్ అకస్మత్తుగా బ్రేక్ వేయడంతో వాహనం అదుపు తప్పింది.. ఈక్రమంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న విజయ్‌గోపాల్ రోడ్డుకు ఎడమ వైపున పడగా, కంపాటి నరసింహులు రోడ్డుపైనేపడడంతో అప్పుడే వేగంగా వస్తున్న ఆర్టీసి బస్సు ఎడమ టైరు ఆ బాలుడిపై ఎక్కింది.. దీంతో శరీరంపై ఎక్కువ తీవ్ర గాయాలుకావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు..ఇందుకు సంబందిచి మృతుడు నరసింహులు తండ్రి శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ.మంజునాథ్ నేతృత్వంలో కేసు నమోదు చేసి బస్సును స్టేషన్‌నుకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి విలేకర్లకు తెలిపారు..



# మూడు హైవేలు కలిసే విధంగా రాజధాని నిర్మించండి



కర్నూలు అర్బన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

అమరావతి మీద మా వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి అభిప్రాయాలని మావిగన్ అనేది పేరు మీరు ఏమైనా పెట్టుకోండి కానీ మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలని కలుపుతూ రాజధాని ఏరియా గా చేయండి అని అంటే ఆయన మావిగన్ అన్నారు. అని అర్థం లేని మాటలు కూటమి నాయకులు మాట్లాడుతున్నారనీ, కర్నూలు వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేరు ఏదైనా మూడు ప్రాంతాలలో మూడు హైవేలు కలుస్తాయి. అని అన్నారని ఎస్వీ మోహన్ రెడ్డి తెలియపరిచారు. ఏమి లేని ప్రాంతంలో రెండు లక్షల కోట్లతో అభివృద్ధి చేస్తాననడం ఒక రాజధానికి లక్ష ఎకరాల భూమి మూడు కార్ల పంటలు పండించే భూమిని నాశనం చేసే ఉద్దేశంతోనే తమకు వచ్చే పర్సంటేజీల కొరకు ఇంత దారుణానికి ఒడిగడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రాజధాని అక్కడ కట్టాలంటే 40 అడుగుల లోతు నుండి మట్టిని తవ్వి రాజధాని నిర్మించాలి, ఇది ఎంతవరకు సమంజసం ప్రజల సొమ్మును ఇష్టం వచ్చినట్లుగా ఖర్చు పెట్టడం వారి నెత్తిన అధిక భారం వేయడం ఇది కరెక్టేనా అని నిలదీశారు. ఇదే విషయాన్ని శ్రీ కృష్ణ కమిటి కూడా ఇక్కడ నిర్మించడం కష్టమని తేల్చి చెప్పింది. నగరం కట్టడం ఎందుకు అందులో 10 శాతం ఖర్చు పెడితే అద్భుతమైన రాజధాని తయారవు తాదని జగన్ అన్నారు. అని ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పారు. ఈ ఆలోచనని జగన్ 2014 19 అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చెప్పారు అని అన్నారు అమరావతిలో అడుగుకి 12 వేల రూపాయలు ఖర్చు పెట్టి కట్టడాలను కడితే తర్వాత సామాన్య ప్రజలు అడుగుకి 12 వేలు పెట్టి ఎవరైనా ఇళ్ళు కట్టుకోగలరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్లమెంట్లో మా పార్టీ స్టాండ్ని మిథున్ రెడ్డి అమరావతికి వ్యతిరేకం కాదని అందులో జరిగే దోపిడీకి వ్యతిరేకం అని చెప్పాము. మీ అమరావతిలో సి ఆర్ డి ఏ అని పేరు పెట్టుకున్నారు. సి ఆర్ డి ఏ అంటే చంద్రబాబు రియల్ ఎస్టేట్ దోపిడీ అథారిటీ నా అని ఎస్వీ మోహన్ రెడ్డి విమర్శించారు. వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ మా జగనన్న మాట్లాడిన మావిగన్ మీద మీరు మాట్లాడుతున్నారు, మీ మీద జగనన్న గన్ ఎక్కు పెట్టారు. దానికి సమాధానం చెప్పకుండా మావిగన్ పెడతారో ఇంకేమైనా పెట్టుకోండి కానీ రాజధాని ప్రాంతాన్ని మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాల మధ్య పెట్టాలని ప్రజల మధ్య చర్చ మొదలైందని, ప్లాన్ బి గురించి ఆలోచించాలని హితవు పలికారు. వైస్సార్సీపీ సీనియర్ నాయకులు నరసింహులు యాదవ్ మాట్లాడుతూమూడు పంటలు పండే పచ్చని పొలాలని అమరావతిలో ఎడారిలాగా మార్చారని, అమరావతి లో కట్టడాలు అడుగుకి 12వేల రూపాయలనేది పెద్ద దోపిడీ అని విమర్శించారు, ప్రజలు వీళ్ళ దోపిడీని ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని ప్రజలని కోరారు.



## పైకప్పు పెచ్చులు ఊడి పడడంతో..
# ఇద్దరు విద్యార్థులకు గాయాలు





ఆదోని క్రైమ్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

ఆదోని పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో ఉన్న శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాలలో ప్రమాదం చోటుచేసుకుంది. తరగతి గదిలో సుమారు 25 మందిపైగా విద్యార్థులు ఉన్నారు పైకప్పు పెచ్చులు ఊడి పడటంతో మూడో తరగతి చదువుతున్న చరణ్, అరవింద్ అనే విద్యార్థులు గాయాలపాలయ్యారు మిగతా విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న యాజమాన్యం వారిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి ప్రమాదకర గదుల్లో విద్యార్థులకు బోధించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఏది ఏమైనప్పటికీ పాఠశాలకు సంబంధించిన బిల్డింగ్ ఫిట్నెస్ విద్యాశాఖ అధికారులు పరిశీలించి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# జిల్లాలో పోలీసుస్టేషన్‌లో..చోరీల దొంగ అరెస్టు

రూ 15లక్షలవిలువ చేసే నగలు నగదు స్వాదీనం

నంద్యాల,ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి :

నంద్యాల జిల్లాలో వివిద పోలీసు స్టేషన్‌ల్లో చోరీలకు పాల్పపడిన దొంగను ఎట్టకేలకు పోలీసులు పట్టుకుని చెరసాలకు పంపామని జిల్లా యస్పి సునీల్‌సేరాన్ చెప్పారు. యస్పి అందించిన వివరాలమేరకు జిల్లాలోవివిద పోలీసు స్టేషన్‌ల పరిదిలో చోరీలకు పాల్పడినషేక్ బాబావలిని అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ 15లక్షల విలువ చేసేవస్తువులు బంగారు, నగదును స్వాదీనము చేసుకున్నట్లు యస్‌ని చెప్పారు. ఇందులో 97 తులాల బంగారునగలు, 400గ్రాముల వెండి వస్తువులుమరియు రూ 54500నగదును స్వాదీనము చేసుకున్నామని చెప్పారు 2025 సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల జిల్లాలోని పలు పోలీసుస్టేషన్‌లపరిదిలో అనగా నంద్యాల తాలూక, బండిఅత్మకూరు, రేవనూరు, సంజామల గడివేముల, బేతంచెర్ల, అవుకు మొదలగు పోలీసుస్టేషన్‌ల పరిదుల్లో దొంగతనాలకు పాల్పడుతూ నేరస్తులగురంచి నిఘాఉంచాలని నంద్యాల అదేశించామని చెప్పారు. అందులో బాగంగనే 3వ తేది నందమూరినగరు నగరట్రిడ్డ నాలుగకట్టదగ్గరవున్న టి జంక్షన్‌ను వెకహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి నంబరు ప్లేటు లేనిపల్సర్ మోటారుసైకిల్‌ను తిప్పుకునిపారిపోవుటకు ప్రయత్నిస్తుండగా అతనిని పట్టుకుని విచారించడము జరిగింది. జల్సాలకు అలవాటుపడి పలు పోలీసు స్టేషన్‌ల పరిదుల్లో దొంగతనాలు చేసూక్త తప్పించకుని తిరుగుతు ఉండేవాడని అతడే చెప్పారు. ఇతనిని అరెస్టుకు కీలకగా నంద్యాల తాలూక సిఐ ఈశ్వరయ్య, సిసియస్‌సిఐ సురేషన్‌కుమారు, సిసియస్‌హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం(మున్నీ) కీలకమని చెప్పారు.



## రామళ్లకోటలో ఘనంగా
# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

వెల్దుర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో వెలసిన వనం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి నుంచి నిత్యం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తూ కార్యక్రమాలు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు, అధికారులు, గ్రామ ప్రజలు భక్తులతో కలిసి నిర్వ హిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన కొప్పురపు వెంకట రామయ్య శెట్టి, దాదిరెడ్డి సురేంద్ర నాథ్ రెడ్డి, దాదిరెడ్డి జగన్నాథరెడ్డి లచే పూజా కార్యక్రమాల అనంతరం రథోత్సవము కార్యక్రమం వేద పండితుల మంత్రాల నడుమ ఉత్సవమూర్తులను రథంపై కూర్చోబెట్టి శుక్రవారం సాయంత్రం అశేష భక్తజన సందోహం తో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెల్దుర్తి సర్కిల్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెల్దుర్తి క్రిష్ణగిరి ఎస్సైలు నరేష్, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. రాత్రి పారువేట కార్యక్రమం చేపట్టారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాధవస్వామి, రాధాకృష్ణారెడ్డి, రామకృష్ణఆచారి, రామస్వామి, శశి తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి



నందికొట్కూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్య కొరకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అందులో బాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చే డబ్బును లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం సి.ఎం.రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరు అయిన ఎరబలం రామకృష్ణారెడ్డి కి రూ.68,916, సుదీరెడ్డి లలితమ్మకు రూ.4,85,826ల చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు కాతా రమేష్‌రెడ్డి, మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టి అధికార దాహానికి అడ్డుఅదుపులేదా..!?

**: రైతు నోళ్లు కొట్టి పార్టి కార్యాలయం కడతారా? : మార్కెట్ యారడ్డు భూములో తెలుగు దేశం ఆఫీసా?**




**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల రాజకీయ సెగ నానాటికి భగ్గుమంటుంది. మున్సుపల్ ఎన్నికలు సమీ పిస్తున్న వేళరాజకీయలు వాడి వేడిగా సాగుతు న్నాయి. అదికార పార్టిపైమాజీ యంయల్ఎ శిల్పా రవి ఫైర్ అవుతున్నారు. రోజు ఒక దానిపై మాజీ అదికార పార్టిపై భంగుమంటున్నారు. శనివారము కూడా విలేకర్ల సమావేశములో తెలుగు దేశంపార్టిపై ఫైర్ అయ్యారు. వారి పార్టి కార్యాలయం కోసం రైతుల నోళ్ల కొట్టి కార్యాలయం ఎలా కడతారని ఫైర్ అయ్యారు. ఈసందర్భముగా మాజీ యంయల్ఎ మాట్లాడుతూ నంద్యాల నాడు రైతుల కోసం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డు నందు టిడిపి కార్యాలయం నిర్మాణమునకు భూములు దారదత్తము చేయడము చవాలా సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం అదికారములోకి వచ్చిన పిదప భూదామనానికి తెరలేపిందని విమర్శించారు. నంద్యాల నూనెపల్లె ని వ్యవసాయ మార్కెట్ భూములు టిడిపి కార్యాలయంనకు కేటాయింపు ఏమిటని సూటిగా ప్రశ్నించారు. కోట్లాదిరూపాయల విలువ చేసే 2 ఎకరాలు భూమిని టిడిపి కార్యాలయం కోసం కూటాయించడము ఏమిటన్నారు. రైతుల కోసం ఉన్నమార్కెట్ యార్డు భూమిని టిడిపి పార్టి కార్యాలయంనకు ఇవ్వడము దారుణమన్నారు. ఎకరాకుకేవలము ఏడాదికి రూ 1000కి లీసుకు ఇవ్వడము వెనుక మతలబు ఏమిటిని ప్రశ్నించారు. కోట్టాది రూపాయల విలువైన స్థలాన్నిఇ 330 ఏళ్లపాటు అప్పంగా అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నంద్యాల టిడిపి నేతల భూదాహాం ఏ స్థాయికి చేరిందో ఇదిన్ని చూస్తే అర్థము అవుతుంది. రైతుకలు దక్కాల్సిన మార్కెట్ యార్డు స్థలిన్ని కూడా వదలడము లేదు. నూనెపల్లె మార్కెట్ యార్డు పరిదిలోని 2 ఎకరాలస్థలాన్ని టిడిపి అఫీసుకు కోసం కేటాయించడము రైతులను వంచించడమే అన్నారు. ఉకరాకు రూ 1000 రూపాయలు లీజు అంటే అది ప్రభుత్వ అస్థిని దోచిపెట్టము కాదాఅని సూటిగా ప్రశ్నించారు. దీనిపై మేము న్యాయపోరాటము చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అదికారములోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇలాంటి వివాదస్పద నిర్ణయాలు తీసుకోవడముపై రైతులు కూడా అందోళన చెందుతున్నారని చెప్పారు. కేవలము రాకీయయ లబ్ది కోసవ ప్రభుత్వ నిబందన లను పక్కనపెట్టి జివోలు జారీ చేయడముపై వైసిపి పోరాటము ఉదృతము చేస్తామని హెచ్చరించారు. కూటమి సర్కారుపై శిల్పాఫైర్ అయ్యారు. నంద్యాల అబివృద్దినిగాలికి కొదిలేవారని విమర్శించారు. శిల్పా కుటుంబముపై టిడిపి నేతులు చేస్తున్న విమర్శలను మాజీ ఎమ్మెల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి తీవ్రంగా ఖండించారు. సేవా కార్యక్రమాలను అడ్డుకోవడము వల్లనష్టపోయేది పేదలేని అయన హెచ్చరించారు. రెండేళ్ల గడిచిన సాకులు చెపుతూ కాలం గడుతున్నారనికూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. నంద్యాల టెక్కె మార్కుటన యార్డు షాపింగ్ కాంప్లెక్సు వ్యవహారములో తమపై వస్తున్న విమర్శలను శిల్పా రవి కొట్టిపారేశారు. శిథిలావస్థలో ఉన్న కాంప్లెక్సులను నిబందన మేరకేలీజుకు తీసుకున్నామని వాటిని తామే మరమ్మతులు చేసుకున్నామని స్పష్టం చేశారు. టిడిపి అదికారలోకి వచ్చిన నాటి నుండి శిల్పా సహకార్ బ్యాంకు మినరల్ వాటరు ప్లాంటు రైతు సమాఖ్య వంటి సేవా కార్యక్రమాలను అపాలని హుకుం జారీ చేయడంపై అగ్రహంవ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలునిలపివేస్తే శిల్పా కుటుంబారికి వచ్చే నష్టము ఏమీ లేదని నష్టపోయేది పేదప్రజలేఅని గుర్తుంచుకోవాలన్నారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత కొత్తగా ఒక్క భవనాన్ని కూడా నిర్మించలేదని శిల్పా విమర్శించారు. నేటికి కలెక్టరేట్ అర్ఎఅర్యస్ భవనములోనే కొనసాగుతుందని వైసిపి హాయంలోనిర్మించిన భవనాలే నేటికి దిక్కుని గుర్తు చేశారు. నందమూరి నగరుబ్రిడ్జి పనులు కళ్యాణ మండపము భవనాలు ప్రారంబానికి నోచుకోలేదని విమర్శించారు. బొగ్గులైను ప్రాంత ప్రజలకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయడము అన్యాయమన్నారు. ఇక అమరావతి నిర్మాణముపై జగన్మోహన్‌రెడ్డి వ్యతిరేకం కాదని కేవలమునిర్మాణ ఖర్చులపై తమ ప్రశ్నఅని స్పష్టం చేశారు. చదరుపు అడుగుకు 12వేల రూపాయల వ్యయంపై అభ్యంతరము వ్యక్తం చేస్తూనే వైసిపి పథకాలకు పేర్లూ మార్చికూటమి ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందని విమర్శించారు.

# నక్కలదిన్నెలో బాధితులకు రక్షణ కల్పించండి

**- జేఏసీ**




**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండలం నక్కల దిన్నె గ్రామంలో షేక్ దస్తగిరి బాష అతని భార్యపై వారి ఇంటిపక్కనే ఉన్న అగ్రవర్ణాల వారు బాధితులను అనేక ఇబ్బందులకు గురిచేస్తు దాడికి పాల్పడుతూ కులం పేరుతో దూషిస్తున్నారని వారి నుండి బాధితులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా కోరారు. ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ కార్యాలయలో ఆయన మాట్లాడుతూ నక్కలదిన్నెలోని బాధితులకు న్యాయం చేయాలని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నీటి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, బీసీ సంఘం జిల్లా ఇంచార్జీ నరసయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి పాపాల విముక్తి కోసమే ఏసుక్రీస్తు సిలువ మరణం



**పాములపాడు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా మానవాళి పాపాల విముక్తికోసమే ఏసుక్రీస్తు తన్ను తాను సిలువలో మరణం సమర్పించుకొన్నట్లు క్రైస్తవులు నమ్ముతారు. ఆ దినాన్ని గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటారు. పాములపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను పాములపాడు సిఎస్ఐ పాస్ట్రేట్ చైర్మన్ మోహన్‌రాజ్ గాంధీ జేరుశలేంశాల పాస్టర్ సంసోన్ ఎ ప్రాలు క్రీస్తు సిలువలో పలికిన ఏడుమాటలు వివరించారు. ఏసుక్రీస్తు మానవుల పాపం నుండి విముక్తి పొందేందుకు రక్తాన్ని చిందించి బలియాగంగా సమర్పించుకున్నారన్నారు. పాత నిబంధన మానవులు తప్పులు చేసి పాపం చేసి శిక్షను పొందాలని చూపిస్తే కొత్త నిబంధన ఏసు చిందించిన రక్తం ద్వారా మానవాళి పాపాలను క్షమించినట్లు తెలిపారు. తమ పాపాలు ఒప్పుకొని మంచిమార్గంలో జీవించినట్లయితే పరలోకరాజ్యం ఉంటుందని పాస్టర్లు వివరించారు. ఇతరులను ప్రేమించడం, ఇతరుల తప్పిందాలను క్షమించడం, తల్లిదండ్రులను క్షమించడం మంచిమార్గంలో మానవులు జీవించినట్లయితే నిత్యజీవం పొందుతారని గుడ్‌ఫ్రైడే సందర్భంగా సందేశాన్ని అందజేశారు.

# భక్తిశ్రద్ధలతో.. గుడ్ ఫ్రైడే ప్రార్థనలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గుడ్ ఫ్రైడే రోజు ఏసుక్రీస్తు చనిపోవడంతో భక్తులు చాలామంది ఉపవాసాలతో ఉండి చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా జరిగాయి. లోక రక్షకుడైన యేసు క్రీస్తు మానవాళి పాప విముక్తి కోసం సిలువపై ప్రాణత్యాగం చేసిన రోజును స్మరిస్తూ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాన రహదారులపై క్రైస్తవ మతస్తులు భారీ సిలువ ప్రదర్శనలు నిర్వహించారు. క్రీస్తు పడిన శ్రమలను స్మరిస్తూ సాగిన ఈ ప్రదర్శనలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని ప్రాంతాల్లోని చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు త్యాగ నిరతిని, ఆయన బోధించిన ప్రేమ, కరుణ సందేశాలను వివరించారు. యేసు క్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాగుణం అనే గొప్ప విలువలను మత పెద్దలు వారికి బోధించారు. యేసు సిలువ మరణం ద్వారా ఆయన ప్రేమ త్యాగము కరుణ దయ కనికరము తెలుపుతుంది న్నారు. క్రైస్తవులు యేసు క్రీస్తు చేసిన బోధను మనసులో పెట్టుకొని జీవించాలన్నారు ఇతరులతో శాంతి సమాధానం తో మెలగాలని మత పెద్దలు సూచించారు. కర్నూలు నగర శివారులలోని ప్రేమగిరి సీనాయి డివైన్ ధ్యాన ఆశ్రమంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు చాలా ఘనంగా జరిగాయి నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద నుండి సిలువను మూసుకొని ప్రేమ గిరి వరకు వచ్చారు. అక్కడ మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రార్థనలు నిర్వహించారు. ధ్యానాశ్రమం డైరెక్టర్ అజీస్. సుపీరియర్ పౌల్. సీనాయి డివైన్ ధ్యానాశ్రమం అసిస్టెంట్ డైరెక్టర్ మరియు అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ జోబిన్. ఫాదర్ అల్లప్ప. కత్తిడ్రల్ విచారణ గురువు ఫాదర్ ప్రతాప్ రెడ్డి . ఫాదర్ చిన్నపరెడ్డి రెడ్డి. ఫాదర్.ప్రవీణ్. మనోజ్. ప్రేమగిరి బ్రెజిటైన్ సిస్టర్స్. గార్గేయపురం. అభయగిరి వెంకయ్య పల్లె సిస్టర్స్. ఉపదేశులు సంఘ పెద్దలు వేలమంది ప్రజలు పాల్గొన్నారు

# సేవలకు గౌరవం..సర్పంచులకు సన్మానం..!



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిషత్ సమావేశ భవనంలో మండల పరిధిలోని సర్పంచుల పదవీ విరమణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. తమ పదవీకాలంలో గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసిన సర్పంచులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీపీ కడిమెట్ల కేశన్న ఎంపీడీవో బంగారమ్మ, ఈవోఆర్డీ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, పంచాయతీ రాజ్ జయన్న, ఏవో అనసూయమ్మ మరియు ఇతర విభాగాల అధికారులు హాజరయ్యారు. పదవీ విరమణ పొందుతున్న సర్పంచులను పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేశన్న మాట్లాడుతూ గ్రామాభివృద్ధి సర్పంచుల కృషి వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్థాయికి చేర్చడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని అన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వారి సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా ఉండాలని సూచించారు. పదవీ విరమణ పొందిన సర్పంచులు తమ అనుభవాలను పంచుకుంటూ, ప్రజల విశ్వాసం తమకు బలమైందని చెప్పారు. గ్రామ ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, సర్పంచుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సభలో కొన్ని సందర్భాల్లో భావోద్వేగ దృశ్యాలు కనిపించాయి. సర్పంచులు తమ పదవీకాలంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకుంటూ, సహచరులతో గడిపిన రోజులను గుర్తుచేసుకున్నారు. గ్రామా భివృద్ధిలో సర్పంచుల పాత్ర విశేషం. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో సర్పంచులు కీలక పాత్ర పోషించారు. గ్రామస్థాయి పాలనను బలోపేతం చేయడంలో వారు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధిలో సర్పంచుల సేవలను గుర్తుచేసే విధంగా విజయవంతంగా ముగిసింది. వారి కృషి గ్రామాల అభివృద్ధి పథంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని సభలో పలువురు అభిప్రాయపడ్డారు.

# భక్తిశ్రద్ధలతో ఏడు మాటల ధ్యానం

**- ప్రార్థనలకు హాజరైన సంఘస్థులు**



**రుద్రవరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రైస్తవ సోదరులు శుక్రవారం ఏసుక్రీస్తు ప్రభువు సిలువలో పలికిన ఏడు మాటల ధ్యానాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, పేరూరు, పెద్దకంబలూరు, చిన్నకంబలూరు, బీరవోలు, తిమ్మన్నపల్లి, నర్సాపురం, పలు గ్రామాల్లో చర్చిల్లో శుక్రవారం సందర్భంగా క్రైస్తవ సంఘస్థులకు సిలువలో పలికిన ఏడుమాటల విశిష్టతను సంఘస్థులకు అయా చర్చిల్లో పాస్టర్‌లు బోధించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక సిఎస్ఐ పాస్టర్ రెవ.సురేష్ బాబు, రిటైర్డు రెవ.జాన్ బాబులు ప్రసంగిస్తు క్రీస్తు లేఖనాల నేరవేర్పుకై తండ్రి చిత్తానుసారం ఈలోకానికి వచ్చి సర్వమానవాళి రక్షణార్థమై ఆయన సిలువలో శ్రమలను భరిస్తు మృతిచెందడం జరిగిందన్నారు. ఉపవాసంలో ఉన్న క్రైస్తవులకు గంధం శిఖామణి భోజన వసతిని ఏర్పాటు చేశారు.

# గిట్టుబాటు ధర లేక..మొక్కజొన్న.. రైతుల ఆవేదన..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రైతులకు మరింత నష్టాన్ని కలిగించిందన్నారు. అంతేకాకుండా వాయిదాల పద్ధతిలో చెల్లింపులు చేయడం రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత కష్టాల్లోకి నెట్టిందని తెలిపారు. రబీ సీజన్‌లో కూడా పరిస్థితి ఆశాజనకంగా లేదని రైతులు చెబుతున్నారు. మండలంలోని పసుపల పెద్దరాజుపాలెం, కాల్ నాయక్ తాండా, పసుపలతాండా చిన్నరాజుపాలెం, చిన్న రాజుపాలెం తాండ బద్రి నాయక్ తాండా ప్రాంతాల్లో విస్తారంగా మొక్కజొన్న సాగు చేసినప్పటికీ, వేసవి కారణంగా బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో పంటలకు తగినంత నీరు అందక దిగుబడి తగ్గిందన్నారు. ప్రస్తుతం ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి కూడా రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మండలంలోని మొక్కజొన్న సాగు చేసిన గ్రామాల రైతులు రబీ సీజన్‌లో సుమారు 5,000 హెక్టార్లలో సాగు చేసిన పంటకు కనీసం ఇప్పుడు అయినా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో పండించిన మొక్కజొన్నకు కూడా క్వింటాకు రూ. 1,700 నుంచి రూ. 1,720 వరకు మాత్రమే వ్యాపారస్తులు ధర నిర్ధారిస్తున్నారని తెలిపారు. మొక్కజొన్న పంటకు పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నష్టాలతో మగ్గిపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారుల దోపిడీ నుంచి రైతులను కాపాడి, నష్టాల్లో ఉన్న మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మండల రైతులు కోరుతున్నారు.

# సర్వ మానవాళి రక్షణ కోసమే సిలువపై బలి అయిన క్రీస్తు



**చాగలమర్రి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** సర్వ మానవాళిని రక్షించేందుకు ఏసుక్రీస్తు, స్వయానా మానవ అవతారమెత్తి సిలువపై మరణించేందుకు గుర్తుగానే శుభశుక్రవారంని జరుపుకుంటున్నామని, చాగలమర్రి మండలం క్రైస్తవ మత గురువులు, డీనరీ చైర్మన్ లు రెవరెండ్ నందం ఐజక్, జీవి చంద్రశేఖర్, గాలిపోతూ సంపత్ సౌందర్య రాజు, చెంచుల రవీంద్ర నాథ్, కిషోర్, విద్యాకర్, ఎబిన్, ఇతర క్రైస్తవ పాస్టర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రేమ త్యాగము క్షమాపణ ఫలితం శుభ శుక్రవారం శుభ గీతం సిలువపై క్రీస్తు పలికిన ఏడు మాటల పరమార్థం. సర్వలోక కళ్యాణార్థం ప్రభువు చేసిన సిలువ యాగం పాపముల విముక్తి నిత్యజీవ మార్గం మోక్షమార్గము చూపించడానికి ప్రభుత్వం చూపిన త్యాగమే మంచి శుభశుక్రవార ఫలితం అన్నారు. 1." తండ్రి మీరు ఏమి చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించు " మానవాళి చేసిన తప్పుల కోసం దేవాది దేవునితో వారి తప్పులను పాపాలను క్షమించమని వేడుకొనటం ఖి2. నేడు నీవు నాతో కూడా పరదేశులో ఉందువు. ఏసుక్రీస్తు తో పాటు యూదుల ఆచారం ప్రకారం ఎవరైనా ప్రవక్త గాని రాజు గాని, మరణశిక్ష విధిస్తే వారితోపాటు ఇద్దరినీ ఆ శిక్షకు సమానంగా శిక్ష వేయాలి కనుక ఏసుక్రీస్తు పార్టీ ఇద్దరు దొంగలను సిలువ వేయడం జరిగింది. వారిలో ఒక దొంగ క్రీస్తును ఉద్దేశించి మాట్లాడుతూ, మేము చేసిన పాపాలకు నేరాలకు ఘోరాలకు ఈ శిక్ష మాకు తప్పదు కానీ, నీవు పాపమెరుగని, తప్పులు చేయని దేవుని కుమారుడు కనుక నీకెందుకు ఈ శిక్ష అని, అయినా నీ మహిమ రాజ్యంలోకి వచ్చినప్పుడు నన్ను జ్ఞాపకం చేసుకోండి అంటే ఆ దొంగతో ఏసుక్రీస్తు వెంటనే నేడు నాతో కూడా పరదేశులోఉందువని ఆ దొంగకు తనతో పాటు పరదేశులో స్థానం ఇచ్చాడు. 3 మాటగా అమ్మ ఇదిగో నీ కుమారుడు, యోహాను చూసి ఇదిగో నీ తల్లి అని క్రీస్తు తల్లికి ఆదరణ చూపించాడు. 4 వ మాటగా ఏలి, ఏలి, లామా, సభక్తాని?. అని బిగ్గరగా అరిచి నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివని, బిగ్గరగా అరవడంతో, లోకమంతా చీకటయ్యి, దేవాలయపు తెర నడిమికి చినిగిందని అది ఇప్పటికీ అంతుచిక్కడం లేదు, దేవాది దేవుని వేడుకున్నాడు. 5 వ మాట, ఎర్రటి ఎండలో సిలువ వేసిన ఏసుక్రీస్తు అప్పటికి 40 రోజులు ఉపవాసం ఉండి ఈ మాటలన్నీ శిలువపై పలకడంతో "నేను దప్పికొనుచున్నాను" పలకడంతో అక్కడే ఉన్న సైనికులు చేదు చెరుకను దాహంగా ఇచ్చారు. 6 వ " సమాప్తమైనది " సర్వ మానవాళికి రక్షణ ఇస్తూ మానవులు చేసిన తప్పిదాలకు ఇంకా ముగింపు పలికిస్తూ ఏసుక్రీస్తును దేవాది దేవుడు ఈ లోకానికి పంపించిన పనులన్నింటినీ తుద ముట్టించి సర్వము సమాప్తమైనదని సిలువపై బిగ్గరుగా అర్చడం జరిగింది. 7 వ తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను అని సిలువపై ఏడు మాటలు మానవాళికి సందేశాన్ని ఇచ్చి తన ఆత్మను అప్పగించి మానవాళి రక్షణ కోసం నిరంతరము పాటుపడిన వ్యక్తి అని యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ఏడు సందేశాలుగా బోధించారు. శుభ శుక్రవారం గీతాలను బాధతో కన్నీటితో విలపించడం జరిగింది. ప్రత్యేక ప్రార్థనలు క్రైస్తవ మత గురువులు చేసి నేటితో ఉపవాస దినాలను ముగించారు. అనంతరము ఉపవాస ప్రార్థనలతో ఉన్నవారికి ప్రేమ విందును ఆయా చర్చలలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ బోధకులు, పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు

# తిరుమలకు బయలుదేరిన నాయనపల్లె భజన బృందం



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని నాయనపల్లె గ్రామానికి చెందిన భజన బృందం తిరుమలలో భజన కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలివెళ్లారు. గ్రామానికి చెందిన శ్రీగుండుమల్లేశ్వర భజన బృంద సభ్యులు కె శివరామిరెడ్డి, వై వెంకటేశ్వర్‌రెడ్డి, కె లక్ష్మీరెడ్డి, వై నాగేశ్వర్‌రెడ్డి, జె పెద్దయ్య, జె చిన్నయ్య, జె గంగధర్, కె భువనేశ్వర్‌రెడ్డి, టి దస్తగిరి, టి మధుమోహన్, టి రాజు, సి రాజ, సి రాంచరణ్, సబ్బన్న, వీరందరు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారు నాయనపల్లె గ్రామానికి చెందిన గుండుమల్లేశ్వర భజన బృందం వారికి తిరుమలలో భజన కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించడంతో బృందం సభ్యులు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు తమను ఆహ్వానించడం పట్ల భజనబృందం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# శ్రీరామాలయం వార్షికోత్సవ బ్రహోత్సవాల్లో మూడవ రోజు శేషవాహన సేవ

**కర్నూల విద్య, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పాతనగరంలో మైన్ బజారులో 200 సంవత్సరాల క్రితం ఎలుకూరు వంశస్థుల వారిచే నిర్మించబడిన గత సంవత్సరం 100 సంవత్సరాల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించుకున్న పేట రామాలయంలో శుక్రవారం వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకులు మాళిగి హనుమేషాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి సు ప్రభాతసేవ, మహాభిషేకం, శుక్రవారం ప్రత్యేకంగా శ్రీఏకాంత రాములవారు నారాసింహావతారంగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. బెంగళూరు వాస్తవ్యులైన సుధా పండితులు శ్రీకాంతాచార్యులచే పండిత ప్రవచనం అనంతరం సీతారామకళ్యాణ సమేత హనుమంతుని సహితంగా శేషవాహనంపై పురవీధుల గుండా ఊరేగించారు. కడప వాస్తవ్యులు సుధా పండితులు మాళిగి విద్యానిధి అచార్యుల ఆధ్వంలో ఋత్వికరణం, బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని సూచిస్తు ధ్వజారోహణం దేవతా ప్రతిష్టన, వాహన పూజలు చేశారు. తర్వాత స్వామివారి ఉత్సవ మూర్తులకు ఉంజల్ సేవ నిర్వహించారు. బాలబాలికలతో కరణం అర్చన, హరిప్రియ, సతీష్ గారల ఆధ్వర్యంలో భరతనాట్యం, భక్తిపాటలు, శ్లోకాలు వంటి ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. పాతనగరంలోని విద్యాటిఫిన్ అధినేత సురేష్ పడియాల సౌజన్యంతో అన్నప్రసాదం, ప్రముఖ స్వీట్ వ్యాపారస్థులు గిడ్డయ్య సహకారంతో స్వీట్ వితరణ చేయడం జరిగింది. కార్య క్రమంలో దేవాదాయధర్మదాయశాఖ సబార్డినేట్ శ్రీనివాసులు, రాఘవేంద్రప్రసాద్, చంద్రకాంత్, మాళిగి పావని, చించోలికర్, రవిప్రశాంత్, రాఘవేంద్రమూర్తి పాల్గొన్నారు.

# అదుపు తప్పిన మోటార్ సైకిల్..ఒకరికి తీవ్రగాయాలు..

**రుద్రవరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంలోని ప్రధాన రహదారిలో మోటార్ సైకిల్ అదుపు తప్పి కిందపడడంతో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. 108 వాహనం సిబ్బంది ఈఎంటి శ్రీనివాసులు, ఫైలెట్ శ్రీకాంత్ వివరాల మేరకు రుద్రవరంలోని బెస్తకాలనీకి చెందిన నరేష్ అనే వ్యక్తి మోటార్‌సైకిల్ మీద తన పనుల నిమిత్తం ఆళ్లగడ్డ వెళ్లి రుద్రవరం వస్తుండగా మండల కేంద్రంలోని సంతమార్కెట్ సమీపంలో మోటార్‌సైకిల్ అదుపుతప్పి కిందపడడం అతను తీవ్రంగా గాయపడ్డారన్నారు. ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు.

# రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయండి




**డోన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** డోన్ పట్టణ ప్రజలకు ప్రధాన సమస్య గా ఉన్న రైల్వే గేట్ల ను అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుచేసి ప్రజలకి సౌకర్యం కల్పించాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య విజ్ఞప్తి చేశారు శుక్రవారం సిపిఐ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మరియు అప్పటి రైల్వే మంత్రి పేర్ల మీద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు తప్ప పనులు మాత్రం జరగలేదని దాదాపు మూడు సంవత్సరాల కాలంలో మూడు అడుగుల పని కూడా జరగలేదని వారు ఆరోపించారు డోన్ పట్టణం పాటు నియోజకవర్గంలోని ప్రజలు నిత్యం వారి కార్యకలాపాల కోసం వస్తుంటారని ఇలాంటి ప్రధాన సమస్యను పట్టించుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శమని వారు విమర్శించారు స్థానిక శాసనసభ్యులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చొరవ తీసుకొని పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని వారు కోరారు వేసవికాలంలో ప్రజలు ఎక్కువసేపు గేట్లు వేయడం వల్ల అనారోగ్యాల పాలవుతున్నా రని వృద్ధులు చిన్నపిల్లలకి రైల్వే గేట్లలో వెళ్లాలంటే ఎండవేడికి తట్టుకోలేక స్పృహ కోల్పోయి పడిపోయే పరిస్థితి ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు చలువ పందిరి కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు రైల్వే మరియు ఆర్ అండ్ బి అధికారులు బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టకపోతే పట్టణంలో ప్రముఖుల తో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు ప్రజలను కలుపుకొని ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తుంది అని వారు హెచ్చరించారు దిశ పట్టణ కన్వీనర్ మోట రాముడు, మండల కార్యదర్శి బి నారాయణ, పట్టణ కన్వీనర్ కమిటీ సభ్యులు కే నాగరాజు, ఎన్ కె రామ మోహన్, ఎం పుల్లయ్య జి అబ్బాస్ పాల్గొన్నారు.

# 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అమరావతి



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** రాజధానిగా అమరావతి బిల్లు ఉభయ సభల ఆమోదం పొందడం ఐదు కోట్ల తెలుగు ప్రజల ఆకాంక్షను తీర్చిన ఘనత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వల్లనే ఇది సాధ్యమైందని నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ అన్నారు ఈ విజయం వెనక వేలాది మంది రైతుల పోరాటాలు త్యాగాలు ఉన్నాయని అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా సహకారంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ఇది సాధ్యమైందని పేర్కొన్నారు బిర్లా కాంపౌండ్ లోని స్థానిక కార్యాలయంలో అమరావతికి చట్టబద్ధత లభించినందుకు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. విజయకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందుతుంది అలాగే అభివృద్ధిని వికేంద్రీకరణ చేసి అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మళ్లీ ఇప్పుడు మావిగన్ అంటూ పిచ్చి వాక్యాలు చేస్తూ ప్రజలలో నవ్వుల పాలు అవుతున్నారన్నారు.

# విద్యార్థుల కోసం వాటర్ కూలర్ విరాళం

**: అందజేసిన బి.సి. రాజారెడ్డి**




**బనగానపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి. రాజారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు. కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత చేసిన విజ్ఞప్తి మేరకు అప్పట్లో ఇచ్చిన హామీని రాజారెడ్డి నెరవేర్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాజారెడ్డి చేసిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. బోధనా, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఆయన సేవాభావాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విరాళం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రేమ, త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే



**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రేమ, త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని రైట్, రెవ. మేకల మణిరాజ్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడ్‌ను పురస్కరించుకొని మునగాల సిఎస్ఐ చర్చిలో ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడుమాటలను ధ్యానించారు. రైట్.రెవ. మణిబాబు క్రైస్తవ సోదరులనుద్దేశించి ప్రసంగిస్తు క్రీస్తు లేఖనాల నేరవేర్పుకై తండ్రి చిత్తానుసారం ఈలోకానికి వచ్చి సర్వమానవాళి రక్షణార్థమై ఆయన సిలువలో శ్రమలను భరిస్తు మృతిచెందడం జరిగిందన్నారు. మన దోషములను బట్టి నలుగ గొట్టబడెను, మన సమాధానార్థమైన శిక్ష ఆతనిమీద పడెను మరణం నొందునట్లు ఆతడు తన ప్రాణము దారపోసెను అని ఏసుక్రీసు సిలువలో పడిన శ్రమల గురించి వివరించారు. దేవుడు మన యేడల తమ ప్రేమను వెల్లడిపరుస్తున్నారు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయేను. క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మనం అట్టి మనసును ఆయుధముగా ధరించుకోవాలని పిలుపునిచ్చారు. సంఘ పెద్దలు ఎస్ జ్ఞానవరం, ప్రభుదాస్, యేసన్న, జయన్న, సంఘ సభ్యులు ఏసుదాసు, ప్రేమ్, దాయాది భాస్కర్, అఖిల్, ప్రసన్నకుమార్, ఇమ్మానియేలు పెద్ద ఎత్తన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారుల బాధ్యతలు

**కొత్తపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామపంచాయితీల సర్పంచ్‌ల పదవికాలం ఏప్రిల్ 2తో ముగిసిన విషయం తెలిసిందే. ఆ గ్రామాల సర్పంచ్‌ల స్థానంలో జిల్లా కలెక్టర్ గ్రామపంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. కొత్తపల్లి మండలంలోని అన్నిగ్రామ పంచాయితీలకు 3వ తేది శుక్రవారం నుండి ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టారు. మండల కేంద్రమైన కొత్తపల్లి, గోకవరం గ్రామపంచాయితీలకు ఎంపీడీవో మేరి, శివపురం, పెద్ద గుమ్మడాపురం గ్రామాలకు తహాశీల్దార్ ఉమారాణి, దుద్యాల, నందికుంట గ్రామ పంచాయితీలకు పశువైద్యులు డా.కె ఆశోక్‌కుమార్, గువ్వలకుంట్ల, జి వీరాపురం గ్రామపంచాయితీలకు మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, ఎదురుపాడు, కొక్కెరంచ గ్రామపంచాయితీలకు డిప్యూటి ఎంపీడీవో కె సుబ్బారావు, ముసలమడుగు, ఎర్రమఠం గ్రామపంచాయితీలకు సచివాలయ డిప్యూటి ఎంపీడీవో ఏపీఆర్ శర్మలు బాధ్యతలు చేపట్టినట్టు ఎంపీడీవో కార్యాలయ అధికారులు తెలిపారు.

# జీసస్ త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే..

**: భక్తిశ్రద్ధలతో చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు..**



**పెద్దకడుబూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** జీసస్ మహా త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే పవిత్రమైన గుడ్ ఫ్రైడే ను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం మండల కేంద్రమైన పెద్ద కడుబూరులో సి ఎస్ ఐ, ఆర్ సీ యం చర్చిల్లో వేలాది మంది క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రార్థనలు కొనసాగాయి అనంతరము 40 రోజులుగా ఉపవాస దీక్షలో క్రైస్తవ సోదరులు నిమ్మరసముతో దీక్షను నిర్మించారు ఈ సందర్భంగా పాస్టర్ ముత్తు మనోహర్ బాబు ఫాదర్ రాజేంద్ర దైవ సందేశం అందించే మానవులు చేసిన తప్పిదాల కోసం క్రీస్తు 40 రోజులు శ్రమలు అనుభవించి సిలువకు బలి అయ్యాడని ఆయన చేసిన త్యాగం ప్రపంచం ఎప్పటికీ మరువదన్నారు క్రీస్తు సిలువ సిలువపై పలికిన ఏడు మాటలను బోధించారు ఆధ్యాత్మిక చింతన ప్రేమ క్షమాపణ గుణం దయ కరుణ తదితర క్రీస్తు నేర్పిన బోధనలు ప్రతి క్రైస్తవుడు పాటించాలన్నారు జీసస్ చేసిన త్యాగాన్ని కృతజ్ఞత భక్తితో స్మరించుకొని క్రీస్తు చూపిన ప్రేమ సాటి వ్యక్తుల పట్ల చూపాలన్నారు అలాగే మండల పరిధిలో హెచ్ మురవని కంపదహాల్ జాలవాడి కంభళదిన్నె బసలదొడ్డి చిన్న తుంబలం కల్లుకుంటా మేక దోనా తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఈ ప్రార్థనలో ఆయా చర్చిల సంఘ పెద్దలు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# ఏడు మాటల ధ్యానం.. క్రైస్తవులకు జీవనయానం..

**: భక్తి శ్రద్ధలతో ఘనంగా గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు..**



**కోసిగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మానవాళి పాపాల కోసం సిలువపై యేసుక్రీస్తు శ్రమలు పొందుతూ ఆకాశానికి, భూమికి మధ్యలో వ్రేలాడుతూ పలికిన ఏడు మాటల ధ్యానమే.. ప్రతి క్రైస్తవుడికి జీవన యానంగా మారిందని, క్రైస్తవుల ఫాదర్‌లు, పాస్టర్‌లు, దైవజనులు అన్నారు. శుక్రవారం క్రైస్తవులకు అత్యంత ముఖ్య దినమైన గుడ్‌ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రార్థనలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోసిగిలోని ఆర్‌సియం, క్రీస్తుసంఘం, సియస్ఐ, ప్రార్థన మందిరాలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు జరిపి, ఏడు మాటలను ద్యానించారు.అంతకు ముందు క్యాథిలిక్ క్రైస్తవులు దొడ్డి బెళగల్ గ్రామం నుండి కోసిగి రంగప్పగట్టు వరకు సిలువను మోసికుని తమ భక్తిని చాటుకున్నారు..సిలువను మోస్తున్న వ్యక్తిని కొరడాలతో కొట్టుతూ కొండపైకి ఎక్కి అక్కడ సిలువను పాతి ప్రత్యేక ప్రార్థనలు చేసారు.. ఈ సందర్భంగా క్రీస్తుసంఘం దైవజనులు డాక్టర్ రాజారత్నం, ప్రేమ్‌కుమార్‌లు ప్రసంగిస్తూ లోక పాపాలను మోసికొను పోవు దేవుని గొర్రెపిల్లగా ఆ దేవదేవుడు ఈ లోకానికి వచ్చాడని, అందరి కోసం ఆ యేసుక్రీస్తు సిలువపై మరణించాడంతో మానవాళికి పాపా ప్రక్షాళన జరిగిందన్నారు.




అనంతరం ఏడు మాటలను ప్రత్యేకంగా నిర్ణయించిన ఏడుగురు భక్తి శ్రద్ధలతో ధ్యానించారు. ఏడుమాటలకు సంబంధించి దైవజనులు చిన్నభూంపల్లి రాజేష్, ఉల్రిధ్ర శాంతిరాజు, సునీత, నవీన్‌కుమార్, శివకుమార్‌లు ధ్యానించారు.. చివరిగా 40 రోజులు ఉపవాస దీక్షలు చేసిన వారికి మజ్జిగ, చల్లని పానీయంలను అందించారు. అలాగే వందగల్లు గ్రామంలోని క్రీస్తు సంఘం, కోసిగిలోని సిద్దప్పపాలెంలో ఉన్న యేసుక్రీస్తు ప్రార్థన మందిరం చర్చిలో భోజన వసతులు కల్పించారు..

## శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**– ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్**



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** నిబంధనలకు విరుద్ధంగా చదుముఉ కొనసాగించిన శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశరు. పైకప్పు పెచ్చులూడి గాయాలపాలై ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆవరు మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఉన్న శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాలలో మూడో తరగతి చదవుతున్న చరణ్, అరవింద్ అనే విద్యార్థులు పాఠశాలలు ఉన్న సమయంలో పై పెచ్చులు ఊడి పడడంతో గాయపడ్డారన్నారు. గుడ్ ఫ్రైడే రోజు ఎలా తరగతులు నిర్వహిస్తారని ప్రశ్నించారు. వెంటనే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కన్నీటితో ముగిసిన శుభశుక్రవారము



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** కరుణ, ప్రేమ పాపాక్షమాపనకు ,పశ్చాపమునకు ప్రతి రూపమే ఈ శుబశుక్రవారము ప్రేత్యేకత నాడు మానవులు పాపపరిహారమునకు క్రీస్తు శిలువను మోసి మృతి చెందాడు అయన నాడు మానవాలి పాపపరిహారము కోసమే శిలువమ్రానుపై మరణించాడు. అయన మరణమును స్మరించుకుంటు క్రైస్తవులు 40 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షను అవలబిస్తారు.అయన మరణము వార్తను ప్రకటిస్తు శుభశుక్రవారము రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మానవాలి కన్నీటితో అన్ని చర్చిల్లో ప్రార్థనలు చేశారు. అందులోబాగంగా నంద్యాల జిల్లాలో ఉన్న 7 నియోజక వర్గాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రము3గంటలకు వరకు స్త్రీలు, పురుషులు కన్నీటితో ప్రార్థనలు చేశారు.

## తండ్రి దేవుని చిత్తాన్ని నెరవేర్చడం కోసమే క్రీస్తు శ్రమలు భరించాడు

**– ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు – రెవరెండ్ ఫాదర్ జి.ప్రవీణ్‌కుమార్**





**ఆదోనిలీగల్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** దైవ ప్రణాళిక ప్రకారమే తన తండ్రి దేవుని చిత్తాన్ని నెరవేర్చడం కోసమే క్రీస్తు అన్నింటిని (శ్రమలను) మౌనంగా భరించాడని కతోలిక బాలయేసు చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జి.ప్రవీణ్ అన్నారు. గుడ్ ఫ్రైడే వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం మండిగిరి చర్చిలో ఘనంగా క్రీస్తు శిలువ శ్రమల యాత్రను కొనసాగించారు. సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రాంగణం నుంచి ప్రధాన రోడ్లు గుండా శిలువను భుజాన మోస్తూ క్రైస్తవులు దేవాలయం చేరుకున్నారు. క్రీస్తు రోమన్ సామ్రాజ్య నేతలకు లొంగిపోయే ముందు గెత్సె మనే తోటలోకి వెళ్లి మోకరిల్లి తీవ్ర మానసిక వేదన చెందాడన్నారు. శిలువను మోస్తూ కలువరి కొండకు వెళ్లి శిలువలో మృతిచెందుతూ క్రీస్తు పలికిన 7 మాటలను వివరించారు. శిలువను తాకిన కలువరి రాళ్లు కలవరపడి కరుణతో క్రీస్తును చూశాయన్నారు. ప్రపంచ మానవాళి పాప పరిహారం కోసమే శిలువలో మృతి చెందాడన్నారు. నాటి పాలకులు క్రీస్తును అన్యాయమైన మరణ తీర్పును విధించారు. ఈ కార్యక్రమంలో గురువులు, కన్యస్త్రీలు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**– వివిధ చర్చిలలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు :** పట్టణంలోని సీఎస్ఐ చర్చి, మహిమ చర్చి, బెరయ, సియోను, మెస్సయ్య తదితర చర్చిల్లో కూడా ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు (ఆయా చర్చిల పాస్టర్ల ఆధ్వర్యంలో) నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**హాలహర్వి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్వి, బాపురం, చింతకుంట, అర్ధగేరి తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ బాలరాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవులకు శాంతి సందేశం బోధించి దైవమార్గంలో నడిపించడానికి వచ్చాడని తెలిపారు. ప్రతిఒక్కరూ ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని సూచించారు. పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు సిలువలో మరణించాడని తెలిపారు. ఏసుక్రీస్తు పాటలు పాడుతూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసుదాసు, ప్రభుదాసు, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వమే ప్రజల కష్టాలు తీర్చేది

**– టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీను**



**మద్దికెర, ఏప్రిల్ 3, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగ్రహారం తప్పట శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏపీకి అమరావతి రాజధాని అయితేనే బాగుంటుందని ప్రజలు యొక్క భావాలను తెలుసుకుని కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందని, పార్లమెంటులో ఉన్న వైసీపీ తప్పా ప్రతిఒక్క పార్టీ అమరావతి రాజధానికి మద్దతు ఇవ్వడంతో ఎంతో సంతోషకరమన్నారు. ఏపీని ప్రపంచ పటంలో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టేది కూటమి ప్రభుత్వమేనన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పెట్రేగుతున్న దళితులపై దాడులు

**– వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్.వి.ఎల్**



**మద్దికెర, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వంలో చిన్నస్థాయి నాయకుడు నుంచి పెద్ద స్థాయి నాయకుడి వరకు దళితులు అంటే చులకన అయ్యిందని వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేలంపాడు వెంకటేశ్వర్లు శుక్రవారంనాడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు పెట్రేగుతున్న చర్యలు శూన్యంగా ఉన్నాయి. దళతులపై దాడులు చేసి కూటమి ప్రభుత్వం దళితులను దూరం చేసుకుంటుందన్నారు. నర్సీపట్నం పండగలో డప్పు కొడుతున్న దళితుడిని స్పీకర్ హోదాలో ఉన్న అయ్యన్నపాత్రుడు చేయి చేసుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. కూటమి నేతల పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం చంద్ర, చిత్రకంటి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వీరే గోనెగండ్ల మండల పంచాయతీలకు ప్రత్యేక అధికారులు



**గోనెగండ్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఏప్రిల్ 3వ తేది నుంచి గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిందని గోనెగండ్ల ఎంపీడీవో మణిమంజరి తెలిపారు.ఏప్రిల్ 2తో గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం జీవోఎంఎస్ నెం 47ని విడుదల చేసిందని దీని ప్రకారం ఏప్రిల్ 3వ తేది నుంచి ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారి ఉంటాడని వారి ఆధ్వర్యంలోనే గ్రామభివృద్ధి పనులు ఇతరత్రపనులు జరుగుతాయన్నారు. గోనెగండ్ల మండలంలో 20 పంచాయతీలు ఉన్నాయని అందుకు గాను ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించిదని తెలిపారు. అలువాల, కులుమాల, పెద్దమరివీడు, పెద్దనేలటూరు, గ్రామాలకు తహశీల్దార్ రాజేశ్వరి ప్రత్యేక అధికారిగా, అగ్రహారం, బైలుప్పల, చిన్నమరవీడు, గంజహళ్లి, కున్నూరు, లింగందిన్నె, తిప్పనూరు గ్రామాలకు ప్రత్యేక అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన, ఎర్రబాడు,గాజులదిన్నె,హెచ్ కైరవాడి, ఐరన్‌బండ, నెరుడుప్పల, ఒంటెడుదిన్నె, గోనెగండ్ల, పుట్టపాశం, వేముగోడు గ్రామాలకు ప్రత్యేక అధికారి ఎంపీడీవో మణిమంజరిని జిల్లా అధికారులు నియమించారు.

## ప్రజా కళాకారుల మహాసభలను జయప్రదం చేయండి



**పత్తికొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ప్రజా కళాకారుల మహాసభలను జయప్రదం చేయాలని ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు కాశీ రమేష్‌నాయుడు పిలుపు నిచ్చారు. వారు మాట్లాడుతు 11వ కర్నూలు జిల్లా మహాసభలో ప్రజా కళ స్ఫూర్తితో ముందుకు వచ్చి ప్రజా గొంతుకగా ప్రజల పక్షాన కళ రూపాలను ప్రదర్శిస్తూ ప్రజాసాంస్కృతిక వారధిగానిలిచింది.ప్రజలను చైతన్యం చేసి అభివృద్ధి పథకంలో నడిపే అక్షర సత్యమే ఉద్యమమే ప్రజలను పీడిస్తున్న కుటుంబాలను విచ్ఛినం చేస్తున్న సారా వ్యతిరేక ఉద్యమాలను ప్రజలకు పెను భారంగా మారిని విద్యుత్ ఉద్యమం, డ్రగ్స్ గంజాయికి వ్యతిరేకంగా ఉద్యమం దాక అనేక జాతులను నడుపుతొంది ప్రజా నాట్యమండలి చైతన్యం చేస్తుందని వారు తెలిపారు.

## గ్రామంలో సమానత్వానికి బాటలు వేయాలి



**తుగ్గలి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** గ్రామాల్లో కుల వివక్షను రూపుమాపి అందరు సమానమే అన్న రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతు తుగ్గలి ఎస్సై నరేష్ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి. మే 5, 6, తేదీలలో లింగనేనిదొడ్డి గ్రామంలో జరగనున్న సుంకులమ్మ అవ్వ ఊరు దేవర ఉత్సవాల్లో దళితులకు కూడా సమాన హక్కులు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సుంకులమ్మ అవ్వ దేవర ఉత్సవాల్లో దళితులకు గుడి ప్రవేశం కల్పిస్తూ గ్రామ ప్రజల సమక్షంలో తుగ్గలి ఎస్సై మాట్లాడి గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దేవర ఉత్సవాలను వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అందరూ సమానంగా పూజలు చేసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలందరితో పాటు సమానంగా దళితులు కూడా దేవర భోణం వెళ్ళడం జరుగుతుందని ఎస్సై స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కుల గురించి అవగాహన కల్పించారు. దళితుల చిరకాల వాంచను సామాజిక సమానత్వాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులందరిని సమన్వయం చేసి ఈ మార్పుకు శ్రీకారం చుట్టిన ఎస్సై నరేష్ ఎమ్మార్పీఎస్ నాయకుడు రామాంజనేయులు మాదిగ, బజారిమాదిగ, రవి మాదిగ, జయరాముడుదళిత సంఘాల నేతలు ఎస్సైకి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## విలేకరిని ఆసుపత్రిలో పరామర్శిస్తున్న వాల్మీకి సంఘం నాయకుడు



**నందికొట్కూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఇటీవలే పట్టణంలో హత్యాయత్నానికి గురై కర్నూలులో ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేకరి స్వామన్నను మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, సామాజిక సేవా కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు శుక్రవారం పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే విలేకర్లపై దాడులకు పాల ్పడడం దారుణమని ఇలాంటి వాటిని ప్రతి ఒక్కరు ఖండిచాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు. భాధితుడు త్వరగా కోలుకోవడానికి వైద్యులు మెరుగైన చికిత్సలు అంధించాలని ఆయన కోరారు.

## ఘనంగా సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు




**నందికొట్కూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పట్టణంలోని సి.ఎస్.ఐ.టౌన్ పునరుత్థాన ఆలయంలో గుడ్ ఫ్రైడే సంధర్భంగా డినరీ చైర్మన్ అబ్రహాం .ఎ ప్రేమ్‌చంద్ సిలువలో యేసు పలికిన ఏడు మాటలు గురించి సంఘమును ఉద్దేశించి ప్రసంగించారు. దేవుడు మన కొరకు ప్రాణ త్యాగం చేశాడని తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ కార్య క్రమంలో యేసు ప్రభువు చూపిన త్యాగం, ప్రేమ, కరుణ, క్షమాపణ, దయాగుణం సర్వమానవాళీకి స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మరియు సెక్రటరీ అంబమ్మ, రవికుమార్, సతీష్, యాటా ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ సంస్థకు జక్కయ్య విరాళం

**– రూ.25 వేలు అందజేసిన వైసీపీ నాయకులు – కృతజ్ఞతలు తెలిపిన సంస్థ యాజమాన్యం**



**మంత్రాలయం, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్)కు బూదూరు వైసీపీ నాయకులు జక్కయ్య శుక్రవారం విరాళం అందజేశారు. ఆర్‌డీటీ సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సేవలో తనవంతు సాయంగా సంస్థ సభ్యులకు రూ.25 వేలు నగదును అందజేశారు. ఎప్పుడు మనం, మన పిల్లలు, మన కుటుంబం అని ఆలోచించకుండా అనాథలకు కూడా సాయం చేసినప్పుడే మన జీవితాలకు సార్థకత ఉంటుందని జక్కయ్య తెలిపారు. అనంతరం ఆర్డీటీ సంస్థ సభ్యులు జక్కయ్యను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ ఏరియా కో-ఆర్డినేటర్ కృష్ణయ్య, సీఓ నరసింహులు, లైబ్రరీ అసిస్టెంట్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధితా కుటుంబాన్ని పరామర్శించిన జైభీమ్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు



**మంత్రాలయం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన దళిత యాకోబు గత రెండు రోజుల క్రితం గుంటూరుకు వెళ్లి మిరపకాయలు అమ్ముకుని గ్రామానికి బియ్యం లారీలో తిరిగి వస్తుండగా ఆత్మకూరు ఘాట్ సెక్షన్ దగ్గర లారీ బోల్తా పడిన ఘటనలో మృతిచెందాడు. మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్యామాఇగ బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంతాపం తెలియజేశరు. యాకోబు మృతి బాధాకరమని వాపోయారు. బాధితా కుటుంబానికి జైభీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో రచ్చుమర్రి గ్రామ సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు వాల్మీకి రోగప్ప, జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు సంగటి యోహాను, జైభీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం ఉపాధ్యక్షులు గర్జి హనుమంతప్ప, జైభీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల నాయకులు గర్జి అచ్యుతరావు, జైభీమ్ ఎమ్మార్పీఎస్ రచ్చుమర్రి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి కృషి

**మంత్రాలయం, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** మండలంలోని వగరూరు గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని సొసైటీ చైర్మన్ రాగమ్మ, గ్రామాధ్యక్షులు పవన్‌కుమార్, గోపాల్, లింగప్ప తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వగరూరు గ్రామంలో నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా సకాలంలో తాగునీరు అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగప్ప, డీలర్ ఈరన్న, రాగప్ప, రమేష్, అయ్యప్ప, దస్తగిరి, జాలవాడి రంగస్వామి, రాముడు పాల్గొన్నారు.



## నారీ శక్తి సొసైటీ మహిళా సభ్యులు ఆర్థికంగా ఎదగాలి

**– నాబార్డు నంద్యాల జిల్లా అభివృద్ధి అధికారి కె.ఆర్.డి. కార్తీక్**




**గడివేముల, ఏప్రిల్ 03, ప్రభాతవార ;** గడివేముల రైతు ఉత్పత్తిదారుల సంఘం సమావేశానికి నాబార్డు నంద్యాల జిల్లా అభివృద్ధి అధికారి కె.ఆర్.డి. కార్తీక్ హాజరయ్యారు. ఎఫ్‌పీఓ బోర్డు సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎఫ్ఈఓ పరిధిలో ఇంకా బిజినెస్ కార్యక్రమాలు మెరుగుపడాలని, అందుకు సంబంధించిన మార్కెట్ సదుపాయాలను అంది పుచ్చుకోవాలని కోరారు. అలాగే రికార్డుల నిర్వహణ నిబద్ధతతో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశం గడివేముల మండలంలో ఉన్న నారీ శక్తి సొసైటీ మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఎఫ్‌పీఓ ద్వారా వ్యాపారం చేసుకునేందుకు మార్కెట్ సదుపాయాలను పొందేందుకు ఎఫ్‌పీఓ బోర్డు సభ్యుల సమక్షంలో సభ్యత్వం తీసుకున్నారు. ఇకపై గడివేముల రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా కూడా మీరు తయారు చేసిన ఉత్పత్తులను మీమీ బ్రాండింగ్ పేరు మీద అమ్ముకోవచ్చని, మీకు మార్కెట్ సదుపాయాలు కూడా కల్పిస్తామని డీడీఎం కేఆర్‌డీ కార్తీక్ తెలిపారు. వీరి వెంట నవ యూత్ అసోసియేషన్ సంస్థ నుంచి నరసింహులు, సత్యవర్ధన్, నారీ శక్తి సొసైటీ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రభావతి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## బీసీల డిమాండ్లను నెరవేర్చాలి

**– బీసీవై కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్**



**హొళగుంద, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** ఫిబ్రవరి 22వ తేదీన సింహగర్జన సభలో బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ బీసీల కోసం చేసిన 5 డిమాండ్లను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కర్నూలు జిల్లా బీసీవై అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఆట్లాడుతూ బీసీల హక్కులకై చారిత్రక ఘట్టం ఏప్రిల్ 11 నుంచి బోడె రామచంద్ర యాదవ్ ఈసీ ధర్మ దీక్ష పేరుతో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభమవుతుందన్నారు. బీసీ సింహగర్జన డిమాండ్లపై ప్రభుత్వం పోరాడతామన్నారు. మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం పూలే మండలల్‌భవన్ వేదికగా బీసీ ధర్మ దీక్ష పేరుతో ఈ ఆమరణ నిరాహార దీక్ష ఈనెల 11వ తేదీన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ చేపట్టనున్నారన్నారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల సామాజిక భద్రత కోసం, బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. రాజధాని అమరావతిలో బీసీల ఆత్మగౌరవ భవనాలు, ఇతర అవసరాల కోసం వెయ్యి ఎకరాలు కేటాయించాలని, రాష్ట్రంలో శాస్త్రీయ ప్రాతిపదికన సమగ్ర కులగణన చేపట్టి, బీసీల కచ్చితమైన జనాభా లెక్కకను తేల్చాలన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీకు వారి జనాభా దామాషా ప్రకారం 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యులు కంది వరుణ్‌కుఆర్‌యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు శేషఫణి, రాయలసీమ బీసీ హక్కుల పోరాట నాయకులు కురువ సుంకన్న, పత్తికొండ నియోజకవర్గ బీసీవై పార్టీ ఇన్‌చార్జి బొబ్బే పక్కీరప్ప, వాల్మీకి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు




**హొళగుంద, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందతో పాటు రాజా కాలనీ, మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా చర్చిలకు వెళ్లి పాస్టర్‌ల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేశరు. గుడ్ ఫ్రైడే మనకు వినయాన్ని నేర్పుతుందని, త్యాగం ద్వారా జీవితం గొప్పదవుతుందని తెలియజేస్తుందన్నారు. మనసులో ద్వేషాన్ని తొలగించాలి, క్షమను అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ శాంతి, దయ మన జీవితాల్లో ఉండాలన్నారు. సత్య మార్గంలో నడవాలని పాస్టర్లు పిలుపునిచ్చారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**మంత్రాలయం, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;** మండల పరిధిలోని బూదూరు, సుగూరు, మంచాల, మాధవరం, చెట్నహళ్లి, తిమ్మాపురం, చిలకలడోణ, మాలపల్లి, రాంపురం, నారాయణపురం, కల్లుదేవకుంట, సుంకేశ్వరి, కాగ్గళ్లు, బసాపురం గ్రామాల్లోని క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి చర్చిలకు పిల్లలు, పెద్దలు, మహిళలు, యువకులు చేరుకుని ప్రార్థనలు నిర్వహించారు. యేసు క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలని, ప్రేమ త్యాగం, దయా కరుణ వంటి గుణాలు అలవర్చుకోవాలని పాస్టర్ దేవదానం, సంఘ పెద్దలు తెలిపారు.

## రాజధానిని మార్చడం ఇక ఏవరితరం కాదు

**– ఏవి సుబ్బారెడ్డి**



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః** ఇకపై రాజధానిని మార్చడం ఏవరి తరం కాదని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డపట్టణంలోని ఎవి ప్లాజా అవరణలోస్థానిక టీడీపీ నాయకులు, కార్యకర ్తలు అమరావతి రాజధాని బిల్లులు ఆమోదంపొందిన సంతోషంలో సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గురువారం పార్లమెంటులో బిల్లుల ఆమోదం పొందినందుకు సంతోషం వ్యక ్తం చేస్తున్నామన్నారు. దాదాపు 7 సంవత ్సరాలుగా మన రాష్ట్రానికి రాజధాని లేకుండా ఉండడం అవేదన కలిగించిందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మంత్రి లోకేష్ బాబుల చోరవతో రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఏవరు మార్చలేనివిధంగా పార్లమెంటులో బిల్లు ఆమోదింపచేయడం హర్షిణీయం అన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజెపి, జనసేన నాయకులను కలుపుకొని వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సూర్యనారాయణరెడ్డి, కెబుల్ చానల్ మేనేజర్ ధనుంజయరెడ్డి, టీడీపీ నాయకులు, ఎవి అభిమానులు పాల్గొన్నారు.

04 page 3_04 page 3.qxd 03-04-2026 PM 10:29 Page 1



# తర్తూరు జాతరలో బినామి పేరున మద్యం దుకాణానికి అనుమతి

**: ప్రివిలేజ్ ఫీజు చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి**

**: ఈవెంట్ పర్మిషన్ ఒకరిది.. మరో షాపు నుండి మద్యం సరఫరా**

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

రాయల సీమలోనే ప్రసిద్ది చెందిన తర్తూరు శ్రీ రంగనాథుని జాతరలో తాత్కాలిక మద్యం విక్రయాలకు ఎక్సైజ్ శాఖ అనుమతి మంజూరు చేసింది. ఈ ఈవెంట్ పర్మిషన్ తర్తూరు గ్రామానికి చెందిన కమాల్ పేరుమీద జాతరలో మద్యం విక్రయాలు చేసుకోవచ్చని అనుమతి ఇచ్చారు. ఈ నెల 2 వతేది నుండి 5 వతేది వరకు (నాలుగు రోజులు) జిల్లా అబ్కారిశాఖ అధికారులు అనుమతి ఇచ్చారు. అయితే ఈవెంట్ నిర్వాకులు ఆంధ్రప్రదేశ్ బేవరేజ్ కార్పోరేషన్ నుండి మద్యం అమ్మకపు ధరపై అదనంగా వసూలు చేసే 12 శాతం ప్రివిలేజ్ ఫీజును చెల్లించకు ండా జూపాడుబంగ్లాలోని ఓ మద్యం దుకాణం యజమాని కొనుగోలు చేసిన మద్యంను జాతరలో విక్రయిస్తున్నారు. ఈ ఈవెంట్‌ను కూడా అబ్కారిశాఖ నియమించిన అధికారుల సమక్ష్యంలో నిర్వహించాలని ఉన్న నిభందనను తుంగలో తొక్కిన నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిసున్నారు. లైసెన్సు దారుడు ప్రభుత్వ ఆదాయానికి హానికల్గించే విధంగా వ్యవహరించ వద్దని, ఈవెంట్ కోసం కొనుగోలు చేసిన, వినియోగించిన మద్యం స్టాక్ నిల్వలను జిల్లాఎక్సైజ్ అధికారులకు తెలిజేయాలనే షరత్తులున్నాయి. అయితే జాతరలో మద్యం విక్రయాలు నిబందనలకు విరుద్దంగా జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి జాతరలో ఈవెంట్ నిర్వాకులు ప్రివిలేజ్ ఫీజు చెల్లించి మద్యం కొనుగోలు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఎక్సైజ్ సిఐ వివరణ: తర్తూరు జాతరలో తాత్కాలిక మద్యం దుకాణం ఏర్పాటుపై గురువారం ఎక్సైజ్ సిఐ రామాంజనేయ నాయక్‌ను ప్రభాతవార్త కోరగా ఈ నెల 2 వతేది నుండి 5 వతేది వరకు అనుమతి ఇవ్వడం జరిగిందని వివరణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ బేవరేజ్ కార్పోరేషన్ నుండి మద్యం అమ్మకపు ధరపై అదనంగా వసూలు చేసే ప్రివిలేజ్ ఫీజు చెల్లించకు ండా మద్యం దుకాణంలోనైనా కాని డిపోనుండైనా తెచ్చుకోవచ్చన్నారు.



# రాబోవు ఎన్నికలే లక్ష్యంగా.. పని చేయండి

**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్తప్రతినిధి :**

మన పార్టి అదికారములో ఉండగా ఎన్నో పనుల చేశాము వాటిని రాబోవు ఎన్నికల్లో ప్రచారము చేసి విజయమే లక్ష్యంగా పని చేయాలని నంద్యాల మాజీ యంయంఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి పార్టి నాయకులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భము ఒక ప్రముఖహోటల్‌ల్లో మాజీ సర్పంచులు, మాజీ కౌన్సులర్లు, యంపిటిసి, యంపిపిలతో సమావేషము నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మనము అదికారములో ఉండగా ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అయితే వాటిని మనము చెపుకోలేక పోయమనిఅన్నారు. ఉదాహరణము నంద్యాలలో మెడికల్ కాలేజి. అలాగే గ్రామంలో పాఠశాల పనరుద్దరణ నాడు నేడు కార్యక్రమము చేపట్టి స్కూల్లో రూపేరేఖలు మార్చమని చెప్పారు. అలాగే అన్ని గ్రామీణ పాఠశాల్లో ఇంగ్లీసు మీడియం ఏర్పాటు చేసి పేదపిల్లలకు కార్పరేట్ విద్యను అందించామని చెప్పారు. అయితే దానిని నేటి తెలుగు దేశం ప్రభుత్వం అడ్డుకుందని చెప్పారు, పేదవారు ఇంగ్లీసు చదువులెఉచదువకూడదా. సియం కుమారుడు నేటి ఐటిశాఖ మంతి ఎక్కడ చదివాడో అయనకు తెలియదా. అలాగే సియం మనుమడు నేడు ప్రభుత్వం పాఠశాల్లో చదవుతున్నాడా అని ముఖ్యమంత్రి కుటుంబముపై ప్రశ్నల వర్షము కురిపించారు. అలాగే స్వాతంత్రము వచ్చినప్పటి నుండి మన రాష్ట్రంలో 11మెడికల్ కాలేజిలు మాత్రమే ఉండేవినిఅలాంటి వాటిని కేవములు 5 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి ఉండా ఏకంగా రాష్ట్రానికి 17మెడికల్‌కాలేజి కేంద్రములో ఒప్పించి తెచ్చామన్నారు. కాని నేడే వాటిని పూర్తిగా చేయడానిక డబ్బులు లేవని చెబుతున్నారు. అయితే అమరావతి నిర్మాణమునకు 200లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయా? మెడికల్ కాలేజిలో పూర్తిగా చేయడానికి కొన్ని నిదులు మాత్రమే అవసరము అవుతాయని చెప్పారు. అలాగే ఇక్కడున్న మంత్రి 6 సార్లు మంత్రి పతదవి చేపట్టారు ఎంత అబివృద్ధి చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. అందుకే ప్రజలు మన వెంట ఉన్నారు. ప్రజల కోసం మనము శ్రమించి ప్రభుత్వం మెడలు వంచాలని పిలుపు నిచ్చారు.



## అల్తాఫ్ హుస్సేన్‌ను పరామర్శించిన బిసి రాజారెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త;**

పట్టణానికి చెందిన టిడిపి ముస్లిం మైనారిటీ నాయకుడు, ఫోటో స్టూడియో యజమాని అల్తాఫ్ హుస్సేన్‌ను బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పరామర్శించారు. గురువారం బనగానపల్లె పట్టణంలో అల్తాఫ్ హుస్సేన్ మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో గాయాలపాలయ్యారు. విషయం తెలిసిన బిసి రాజారెడ్డి శుక్రవారం ఉదయం అల్తాఫ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, ఆయన ఆరోగ్య పరిస్థితిపై విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానికి ఆమోదం

**– కర్నూలులో సంబరాలు,**




**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**

భారతదేశ ప్రజల కల నెరవేరిన సందర్భంగా, ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధానిగా బిల్లు పార్లమెంట్ మరియు రాజ్యసభ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో కర్నూలులో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వహీద్ హుస్సేన్ కార్యాలయంలో బాణాసంచా కాల్చి, నారా చంద్రబాబు నాయుడు మరియు అమరావతి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. టీడీపీ అభిమానుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో నిషార్ అహ్మద్ ఆధ్వర్యంలో డి. జేమ్స్, అఖిల్ (ఐటీడీపీ), డా. ప్రవీణ్, ఎస్. సయ్యద్ బాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ, అమరావతికి చట్టబద్ధత రావడం ఆనందకరమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి వల్లే రాజధాని అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆయనపై నమ్మకంతోనే రైతులు వేల ఎకరాల భూమిని ఇచ్చారని అన్నారు. రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. అదేవిధంగా, అహ్మద్ షరీఫ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ముస్లిం మైనారిటీలు ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. వైసీపీ నేతలకు గట్టి హెచ్చరిక జారీ చేస్తూ, వారి ప్రవర్తన మార్చుకోకపోతే రాజకీయంగా తగిన సమాధానం ఇస్తామని ఘాటుగా వ్యాఖ్యానించారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే దినోత్సవం

**: సెలవును ఎత్తుకున్న ఎంఈఓ మైఖేల్ బాబు**

**డోన్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



గుడ్ ఫ్రైడే దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సంజో స్కూలు నుండి చిగురుమాను పేట చర్చి వరకు క్రిష్ణగిరి మండలం విద్యాశాఖ అధికారి మైఖేల్ బాబు సిలువను ఎత్తుకొని ఏసుక్రీస్తు మన పాపాల కోసం శిలువపై మరణించిన రోజుగా దీనిని భావిస్తారని పేర్కొన్నారు ఏసుక్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరించుకొని అత్యంత పవిత్రమైన రోజు క్రైస్తవులకు ఉపవాస ప్రార్థన మరియు ఆత్మ పరిశీలన దినముగా భావించడం జరుగుతుందని తెలిపారు ప్రార్థనలతో ర్యాలీతో వచ్చి చర్చిలో సందేశాలను వివరించారు మన కోసం ఆయన చేసిన త్యాగంలో మీకు శాంతి లభించాలని ఆయన తెచ్చే నిరీక్షణలో ఆనందం కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు యేసు క్రీస్తు చూపిన ప్రేమ మరియు త్యాగం మన జీవితాలకు వెలుగు నివ్వాలని మీకు మరియు కుటుంబ సభ్యులకు ఆశీర్వాద కరమైన గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా పట్టణంలో ఉన్నటువంటి అన్ని చర్చిలలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు ఈ ప్రార్థన ర్యాలీలలో సంజు స్కూల్ మదర్‌లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హస్టల్లో మెనూ అమలు వసతులపై నిరంతర తనిఖీలు

**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి :**



జిల్లాలోని ఎస్సి, బిసి. సంక్షేమ వసతిగృహాల పనితీరును మరింతమెరుగు పరచివిద్యార్తులకు నాణ్యమైన వసతులుకల్పించడముతో అదికారులు కీలకృగ్రత పోషించాలని కలెక్టరు రాజకుమారి సంక్షేమ అదికారులను అదేశించారు. శుక్రవారము కలెక్టరేట్ లోని పిజిఅర్‌యస్ హాలులో ఎస్సి. బిసి సంక్షేమ వసతి గృహాలపైసంబందిత సంక్షేమ అదికారులతో జిల్లా కలెక్టరు సమీక్షసమవేషము నిర్వహించారు. ఈసమావేషములోసాంఘిక సంక్షమే అదికారి చింతామని, బిసి సంక్షేమ అదికారి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భగా కలెక్టరు మాట్లాడుతూ సోషివెల్ఫేరు శాఖ పనితీరు తగినస్థాయిలో ఉన్నప్పటికి బిసి వేల్ఫేరుశాఖపనితీరుఅశించిన స్థాయిలో లేదని అన్నారు. హస్టల్లో విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైనఅహారముఅందుతున్నదోలేదోనిరంతరపర్యవే క్షించాలనిసూచించారు. ప్రతిహస్టల్‌ల్లోమెనూవివరాలతో ఎద్ద హోర్డింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అదేశించారు. సంక్షేమ అదికారులు తమబాద్యతలను సమర్దవంతముగానిర్వర్థితిస్తు హస్టలల్లో నివసిస్తున్న పేద విద్యార్తులను తమ సొంత పిల్లలుగా బావించి మెరుగైన వసతులు కల్పించేందుకు కృషిచేయాలని కలెక్టరుసూచించారు. అహారనాన్యతవార్డెన్‌పనితీరుత్రాగ ఎనీరుసరపరా పరిశుద్యనివారణ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలులుకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని స్పష్టంచేశారు. జిల్లాలో నిర్వహించిన సమీక్షలోకొన్ని హస్టలుఅత్యల్ప సానుకూలత సాదించగా మరికొన్ని హస్టల్లు అత్యత్తమ పలితాలు సాదించినట్లు వెల్లడించారు. మంచిపనితీరు కపబరచినహస్టల్లను అబినందిస్తూ తక్కువ పనితీరు కనబరచినవార్డెన్‌పైచర్యలుతీసుకోవాలని అదేశించారు. అలాగే జిరోవేస్టుఇన్‌స్టిట్యూషన్స్ లక్ష్యంతో ప్రతిహస్టల్ మరియు ప్రభుత్వసంస్థలో వ్యర్థాలన్విహణ సమర్దవంతంగా అమలుచేయాలిన సూచించారు. తడి చెత్తకంపోస్టు, తమారీచెత్త వర్గాకరణ, కోసం గ్రీన్‌బ్లూరెడ్‌బిన్‌ల ఏర్పాటు పొడిచెత్తద్వారా, అదాయం సాదించడము వంటి చర్యలు తప్పనిసరిగ చేట్టాలనితెలిపారు. హస్టలనప్రాంగ ణములో మొక్కలు పెంచాలనిప్రోత్స హించి పచ్చదనాన్నిపెంచాలనిసూ చించారు. వసతిగృహాల్లోఅకస్మికతనికీలునిర్వహిస్తున్నా మనితాగునీరుపారిశుద్యంఅహారనాణ్యత వార్డన్ అందుబాటువంటి, అంశాల నుక్షుణంగా పరిశీలిస్తు న్నట్లుతెలిపారు. హస్టల్లోఅర్ఓ ప్లాంటుఏర్పాటు పనులనువేగవంతముచేయాలని అదేశించారు. అడికారులందరూవసతి గృహాలను సమన్వయంతో, అదర్శవంతముగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

# ఇక్కడ వైద్యశాఖలో నకిలీ ల్యాబ్‌టెక్నిషన్ ,కాంపోండరే వైద్యుడు..?

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

వైద్య విద్యఅభ్యసించకుండనే కోవెలకుంట్లలో నకిలీ ల్యాబ్ టెక్నిషన్, నకిలీ వైద్యలు ఉత్పన్నం అవుతున్నారని ప్రజలు అంటున్నారు. ఎలాంటి వైద్య విద్య అభ్యసించకుండనే కేవలము అనుభవమే విద్యగా బావించి వైద్యము చేస్తున్నారని ప్రజలు అంటున్నారు దీనిని వైద్య అరోగ్య శాఖకు తెలిసిన ఏమి చేయ్యక పోవడముపై ప్రజల్లో అ శాఖపై పులువిమర్శలున్నాయివారి వైద్యము కొన్ని సందర్బాల్లో వికటించి పేదలు ప్రాణాలు పోగొట్టుకుంటున్న తరుణంలో ఇక్కడ కేవలము అనుభవముతో వైద్యం, అలాగే అటెండరుగా పని చేస్తు ల్యాబ్ టెక్నిషన్‌లుగా అవతారము ఎత్తారని అరోపనలు వినస్తోన్నాయి? కోవెలకుంట్ల పట్టణంలో ఒకప్రముఖ డాక్టరు చాలా కాలం వైద్య సేవలు అందించారు. అయన నాడి పట్టితే చాలు ఎంత భయంకరమైన రోగమైన అట్లే నయం అయిన డాఖనాలు ఉన్నాయి. అలాంటి తరుణములో డాక్టరు వయో బారముతో డాక్టరు వృత్తిని స్వచ్ఛందముగా మానివేశారు అయితే అయన వద్ద పని చేసిన కొందరు ఎలాంటి పట్టా లేకున్నకూడా బోర్డు పెట్టి మరీ వైద్యము అందిస్తున్నట్లు ప్రజలు అరోపిస్తున్నారు. అలాగే అయన వద్దనే సూడిమందు వేస్తు కొనసాగించిన ఒక వ్యక్తి కూడా ల్యాబ్ టెక్నిషన్‌గా అవతారము ఎత్తారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు వైద్యము చేసిన అలాగే రక్త పరీక్షలు చేసిన వాటిని గుడ్డిగా నమ్మిచాలా మంది ఇబ్బందులుపడ్డారని అరోపనలు వినిపిస్తోన్నాయి ఇలాంటి జిల్లా కలెక్టరు తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కొబ్బెర కాయ సైజ్ తగ్గించేయ్..!

**: రంగనాథుని భక్తులను దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్**

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

దేవుని దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు కొబ్బెర కాయ కొట్టడం సర్వ సాధారణం. అది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భావిస్తారు. తమ ఇలవేల్పుకు మొక్కు చెల్లించే ప్రధాన కార్యమిది. దీన్ని సహితం అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. శ్రీ రంగనాథస్వామి జాతరలో టెంకాయల విక్రయ దారుడు భక్తులను నిలవునా దోపిడి చేస్తున్నారు. వేలం పాటలో నిర్ణయించిన నిబందనలకు విరుద్దంగా తక్కువ సైజ్ టెంకాయలను ఎక్కువ ధరకు విక్రయిస్తూ భక్తుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. మార్చి నెల 22 వ తేదిన దేవాలయ చైర్మన్ మండడి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో టెంకాయలు, లడ్డూ, కొబ్బెర చిప్పల వేలం పాటలు నిర్వహించారు. పెద్ద సైజ్ టెంకాయ ఒకటి రూ. 30 ల చొప్పున విక్రయించాలని ముందుగానే వేలం పాటదారులకు టెంకాయ సైజ్ చూపించి వేలం పాటలు నిర్వహించారు. తర్తూరు గ్రామానికి చెందిన రామ్మోహన్‌రెడ్డి రూ. 4,50,000 లకు టెంకాయల వేలం పాట పాడారు. మార్చి నెల 26 నుంచి ఏప్రిల్ 9 వతేది వరకు టెంకాయలు విక్రయించేలా నిర్ణయించారు. అయితే కాంట్రాక్టర్ జాతర ప్రారంభమైన తర్వాత మీడియం సైజ్ టెంకాయలకు బదులు సన్నని కొబ్బెర కాయలు తెచ్చి విక్రయించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కుళ్లిపోయిన కాయలు అమ్మిసొమ్ము చేసుకుంటున్నారు. కుళ్లిన టెంకాయలు అంటగట్టిన కాంట్రాక్టర్‌తో భక్తులు వాగ్వివాదానికి దిగుతున్నారు. టెంకాయలు బయటి నుండి తెచ్చుకునేందుకు అనుమతి లేకపోవడంతో భకు ్తలు విధిలేని పరిస్థితుల్లో అక్కడే కొనుగోలు చేయాల్సివుస్తుంది.



కాంట్రాక్టర్ స్వార్థంతో సైజ్ తక్కువ, కుళ్లిన కాయలు విక్రయిస్తున్న పట్టించుకునే నాధుడే లేడు. భక్తులు ఫిర్యాదు చేసినా ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మీడియం సైజ్ కాయలను విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

**– టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ**

**ఆదోనిటౌన్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;**

వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. తుంగభద్ర కాలువ నుంచి మరో మూడు రోజుల్లో ఆదోనికి నీరు వస్తున్న సందర్భంగా శుక్రవారం ఆదోని పట్టణంలోని బసాపురం ఎస్ఎస్ ట్యాంకును, కాలువను కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ శుక్రవారం సందర్శించారు. రాబోయే ఎండా కాలంలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్య లేకుండా తగినంత నీటిని కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ట్యాంకు పరిస్థితిని సమీక్షించారు. అవసరమైన మరమ్మతులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎల్ఎల్‌సీ చైర్మన్ బసాపురం రామస్వామి, మాజీ ఎంపీపీ మురళి, వడ్డే మాన్ గోపాల్, కల్లుబావి మల్లి, బైచిగేరి ఓంకార్, సాదిక్‌వలి, రాఘవరెడ్డి, రాజశేఖర్, దేవేంద్ర, చిన్న చిట్టి, బాబురావు, వీరేష్, కుప్పగల్లు హనుమంతు, గ్రామ ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సిబ్బంది సమస్యల పరిస్కారము కోసం గ్రీవెన్సు



**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిది :**

పోలీసు సిబ్బందిసమస్యల పరిస్కారముకొరకు పోలీసుసంక్షేమదివస (, గ్రీవెన్సు డే)ప్రతిశుక్రవారము నిర్వహిస్తున్నట్లు జిల్లా యస్ఎ సునీల్‌షెరాన్ చెప్పారు. శుక్రవారము యస్‌పి బంగ్లాలో పోలీసుల గ్రీవెన్సు నిర్వహించగా జిల్లాలో వివిద పోలీసు స్టేషన్లు మరియు విబాగాల్లోవిదులు నిర్వర్థిస్తున్నపోలీసులు సిబ్బంది వారియొక్క సమస్యల గురించి యస్‌పి తెలిపారు. వారి వినతులను యస్‌పి స్వయంగా స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని సత్వరమే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయా సమస్యలను త్వరితగతిన పరిస్కరించాలని సంబందిత పోలీసుల ప్రదాన కార్యాలయం అదికారులను యస్‌ని అదేశించారు. ఈసందర్భముగా యస్‌పి మాట్లాడుతూ విదినిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికిఅదిక ప్రాదాన్యతనిస్తూ పోలీసువేల్ఫేరుడే కార్యక్రమం ద్వారా సిబ్బందిసమస్యలపైసత్వర చర్యలు తీసుకుని పరిపస్కారిస్తున్నామన్నారు. విదుల్లో సిబ్బందిఇబ్బంది పకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకుమెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలిపారు.

## కుటుంబాలకు పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు

**– సిఎంఆర్ఎస్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే**



**పత్తికొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్ద కొడుకులా అండగా నిలబడుతున్నాడని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దురి మండలాలకు చెందిన 32 మంది లబ్దిదారులకు మంజూరు అయిన రూ.14.92 లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు పేద వాళ్ళు ఆనారోగ్యానికి గురైతే ఆ కుటుంబాలకు అండగా ప్రభుత్వం నిలుస్తున్నదని నిరంతరం ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడిమెట్లలో అంతర్ రాష్ట్ర గిరిక పోటీలు.

**ఎమ్మిగనూరు రూరల్ ఏప్రిల్ 03 ప్రభాతవార్త :**

ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో శ్రీ దేవి భూ దేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి రథోతశ్వం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ రథోతశ్వం సందర్బంగా సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అంతర్ రాష్ట్ర గిరిక పోటీలను వైస్సార్సీపీ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. శుక్రవారం ఈ సందర్బంగా మండల పరిధిలో కడిమెట్ల గ్రామములో వైస్సార్సీపీ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు రాష్ట్ర సీఈసీ సభ్యులు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామీణ వాతావరణంలో ఉత్సాహభరితంగా సాగిన ఈ పోటీలను చూడటానికి చుట్ట పక్కన గ్రామాలు ప్రజలే కాకుండా నియోజకవర్గం ప్రజలు తండోపు తండాలుగా తరలి వచ్చి ఈ పోటీలను తిలికించారు. సంప్రదాయ పోటీలు పల్లెల్లో రైతులకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని, గ్రామీణ సంస్క ృతిని కాపాడటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల ఎంపీపీ గొల్ల కేశన్న, కడిమెట్ల సర్పంచ్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మహిళల భద్రత..ప్రతి ఒక్కరి బాధ్యత : డిఎస్పీ భార్గవి

**– సజ్జలగుడ్డం గ్రామంలో మహిళల భద్రతపై డిఎస్పీ అవగాహన..**

**సజ్జలగుడ్డం(కోసిగి), ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**

మహిళల భద్రత అనేది సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి అన్నారు.. శుక్రవారంకోసిగి మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామంలో మహిళల భద్రత, బాల్య వివాహాలు, బాలికల విద్యా ప్రాముఖ్యతపైసిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన ్న డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ మహిళలపై వేధింపులు, దౌర్జన్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.. బాల్య వివాహాలు వారి ఆరోగ్యానికి, విద్యాభివృద్ధికి హానికరమన్నారు.. మహిళల విద్య అనేది సమాజ పురోగతికికీలకమని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.. ఇక రోడ్డు ప్రమాదాలపైమాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబందనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ముఖ్యంగాప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, అతి వేగం నివారించాలన్నారు.. వేసవిలో ఎక్కువ దొంగతనాలు జరిగే అవకాశాలుఉన్నందున అందరు జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, తదితరలు పాల్గొన్నారు..

